19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం | 22-03-2024 | సంపుటి : 19 | సంచిక : 300 | పేజీలు : 10 | రూ॥ 6.00




## గేట్లెత్తింది కాంగ్రెస్ కాదు..



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999 , 9908658888

# కేసీఆర్!

## ముురికినీరు..మంచి నీరు వేరు చేస్తుండు

- తాలును జల్లెడ పడుతుండు.
- బియ్యంలో మెరిగెలు ఏరేస్తుండు!
- ఎగిరిపోయే చిలకలేవని లెక్కేస్తుండు.
- గోడమీద పిల్లులకు గంటలు కట్టిండు.
- కాంగ్రెస్ లో చేరి కుడితిలో పడ్డ ఎలుకలను చూస్తుండు.
- అవకాశవాదులకు రాజకీయం లేకుండా చేస్తుండు.
- కారుకు కొత్త రూపును తెస్తుండు.
- పనిచేసే వారెవరు...పారిపోయేవారెవరో తేలుస్తుండు.
- అవకాశవాదులను దోషులుగా నిలుపుతుండు.
- రాజనీతికి కొత్త భాష్యం చెబుతుండు.
- అదీ కేసిఆర్ రాజకీయ చాణక్యం.
- ఏ పార్టీకి అర్థం కాని రణతంత్రం.

హైదరాబాద్, నేటిధాత్రి: ఎంత మంచినీటిలోనైనా చుక్కమురికి నీరు చేరితే మొత్తం చెడిపోతుంది. ఎంత మంచి తేనేలోనైనా ఒక్క చుక్కనీటి చుక్కకలిపితే పాడైపోతుంది. సరిగ్గా బిఆర్‌ఎస్‌లో ఇదే జరిగింది. నీటిలో మురికినీరు చేసినా శుద్ది చేసే అవకాశం వుంటుంది. కాని తేనెను బాగు చేయలేం. తిరిగి తేనెను ఉపయోగించలేం. ఇప్పుడు సరిగ్గా బిఆర్‌ఎస్ అదే స్దితిలో వుంది. అందుకే పాచి నీరును వేరు చేయాలి. ప్రతి ఇంట్లో వాటర్ ప్యూరిఫయర్ ఏర్పాటు చేసుకున్నట్లే బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ కూడా పార్టీని శుభ్రం చేస్తున్నారు. మలినమైన, మకిలమైన నాయకులను దూరం పెడుతున్నారు. నిజానికి గేట్లు ఎత్తేశామని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటుంది కాని, అసలు గేట్లు ఎత్తింది కేసిఆర్. పట్టి పట్టి లింగం కడితే భక్తుడు కాలేదు. నమ్మకం లేని వారిని ఎంత పట్టి వుంచినా బుద్ది మార్చుకోలేరు.

పూర్తి వార్తా 10 వ పేజీలో

ANNIVERSARY 19 YEAR

నేటిధాత్రి

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిఖార్సయిన వార్తల నిజరూపం


# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Friday 22-03-2024 Vol: 19 Issue: 300 Pages :2 Rs 6.00

# Mining Fraud (Episode - 2)




## No security for Lives of People



# Granite Business in Crores



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- No bother about environment degradation
- Elagandula fort gradually facing destruction
- Indifferent rulers remain tight lipped.
- Elagandula is the sign of Telugu history
- Karimnagar is the place for first Telugu kings
- The sign of grandeur of Satavahanas
- The history of Elagandula fort is being buried
- Greatly spoiling the environment
- Town is fully covered with dust
- Village Tank is being fill up with stones
- Historical signs are gradually disappearing
- Drinking water tank now in the way of disappearing
- Tank water turned with pollution
- Fishermen lost their livelihood
- Indifferent nature of the Government taking the problem to severe stage
- Nobody bothering about historical signs
- Development shall not cause for destruction of lives
- Historical identity gradually disappearing
- People are unable to live in peace

Hyderabad, Netidhathri:

Once if anybody questioned about historical signs of a place, the general answer was nearby hills and forest areas. But now situation is totally changed. Such hills those still remain as sign of history gradually disappearing due to granite activity. In other words hills lost their historical identity and remain a place of hectic granite activity. The value of business is crores. History is nothing but a sentiment. We can easily let it in our books. Just by looking at the hill is nothing benefit to us. If you start digging, earning of money is possible. That entire hill turned in the form like gold and gives you crores of rupees. Our predecessors enjoyed their life by just looking at the nature beauty on such hills. Like that they cause to protect the environment. Now such hill gradually subjected to destruction in the cover of development. At the same time it is causing to earn limitless money. Now if you dig a hill it will give money, after transforming it as even land, there you can construct building. These also facilitate you to create wealth. Like that now this destruction is causing to create wealth. The greediness and indifferent nature of granite business people will greatly damage the life of future generations.

It became general phenomenon that everybody's negligence towards protecting the historical signs and thinking on business. Business gives a chance to earn money but what will be the gain with sentiment? That sentiment confined to our predecessors. They protected our environment, but we are creating destruction. We feel earning money is progress. For this purpose greedy people are digging the hills and accumulating wealth. Till yesterday, hills stood in support of lives. Now they are gradually disappearing. In the place where hill is disappeared real estate business enters like octopus. Like that entire nature's beauty faces utter ruin. Still we are not able to understand why these natural calamities

19 ANNIVERSARY YEAR

www.netidhatri.com నేటిధాత్రి Webportal You Tube

**19 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్


నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

శుక్రవారం | 22-03-2024 | సంపుటి : 19 | సంచిక : 300 | పేజీలు : 3 | రూ॥ 6.00

## సీఎం పదవిపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు




హైదరాబాద్, నేటిధాత్రి:
సీఎం పదవిపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో నేను చాలా జూనియర్‌ని.. నేనెలా సీఎం అవుతానని ప్రశ్నించారు. గురువారం మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ఎవరికి తోచిన విధంగా వాళ్లు రాసుకుంటున్నారు.. సీఎం అవుతానని నేను అనుకుంటే అది బుద్ధి తక్కువ తనం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ధరణిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## స్టార్లు.. మీపై కేసెందుకు పెట్టొద్దు?

# సెలబ్రిటీల ప్రకటనల మాయ!




















- భూమి ఎక్కడుందో కూడా తెలియకుండా స్టూడియోల్లో నటన.
- భూదాన్ భూముల్లో ,చెరువుల్లో, కుంటల్లో ,ఏ భూముల్లో అపార్ట్మెంట్లు కడుతున్నారో కూడా తెలియకుండా ప్రకటనలో నటిస్తున్నారు.
- **స్టార్లను చూసి మోసపోకండి.**
- మన డబ్బులే స్టార్ల ప్రకటనలకు వెదజల్లుతారు.
- ప్రజలు కష్టపడి కూడబెట్టుకున్నది కొల్లగొడతారు.
- అదును చూసి బోర్డులు తిప్పేస్తారు.
- జనం మోసపోతారు...స్టార్లు చేతులు దులుపుకుంటారు.

## త్వరలో మీ “నేటిధాత్రి”లో “సెలబ్రిటీలు” ప్రచారం చేసిన “వెంచర్లు”, “అపార్టుమెంట్లు”, “ఫార్మ్ లాండ్స్”లలో ఉన్న అవకతవకలు “ఎక్స్ క్లూజివ్‌గా”

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ఎకరాకు పదివేల పరిహారం చెల్లిస్తాం
- గతంలో సాయం చేయని బిఆర్ఎస్ దుష్ప్రచారం
- పార్లమెంట్ ఎన్నికల తరవాత బిఆర్ఎస్ గల్లంతు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి



నిజామాబాద్, నేటిధాత్రి:
పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు లో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తెలంగాణలో పలు జిల్లాల్లో రైతులకు పంట నష్టం జరిగింది. అయితే ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్న సమయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నదాతలకు శుభవార్త చెప్పారు. 'ఉల్టా చోర్ కొత్వాల్‌కు డాంటే అన్నట్లు బీఆర్ఎస్ నాయకుల తీరు ఉంది. ప్రభుత్వం ఏర్పాటైన వారం గడువక ముందే ఇది అమలు చేయలేదు అని అధికార కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుంది. ఒక్క సీట్ నెగ్గడం గగనమే. త్వరలో బీఆర్ఎస్ పార్టీ మూతపడుతుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతన్నలు నష్టపోయారు. నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జూపల్లి వివరించారు. రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికా వద్దు. పంట నష్టంపై సర్వే చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతన్నల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని' మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అకాల వర్షాలు, వరదలు వచ్చినా, కరువు వచ్చి పంటలు దెబ్బతిన్న గత పదేళ్లలో పంట నష్టం కింద సాయం చేయలేదని.. కనీసం పంట నష్టంపై నివేదికలు కూడా తెప్పించలేదన్నారు జూపల్లి కృష్ణారావు. రైతు భరోసా పథకం ద్వారా 3.5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే రూ. 4,295 కోట్లు జమ చేశామన్నారు. 69.86 లక్షల రైతులకు గాను 58.66 లక్షల మంది రైతులకు రైతు భరోసా చెల్లిం చారు. మిగిలిన రైతులకు వారం రోజుల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు చెప్పారు.

రైతుల సమస్యలు తీరుస్తూనే, మూడు నెలల స్వల్ప కాలంలోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తోంది కాంగ్రెస్ ప్రభు త్వం. ఒకటో తారీకునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాం. 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం అన్నా రు. ధనిక రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చి 8 లక్షల కోట్ల అప్పులు మిగి ల్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం.

కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే నాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అధిక వడ్డీ భారమైన ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## అడవులతోనే మానవ మనుగడ


### వాటిని కాపాడుకోవాలి : మంత్రి సురేఖ



హైదరాబాద్, నేటిధాత్రి:
అడవులను సంరక్షించుకునే దిశగా అడుగులు వేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. అడవులు తగ్గి పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని చెప్పారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి స్పందించారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే బాగుంటుందని మంత్రి అన్నారు. మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించాలని కోరారు. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమని తెలిపారు. అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని చెప్పారు. 'అడవులు, ఆవిష్కరణలు : మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు' థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

## సెల్‌ఫోన్ సీజ్ చేయడమేంటి.. రేవంత్ రెడ్డి గారు..?

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్



హైదరాబాద్, నేటిధాత్రి:
చిత్రపురి సిటీలో రూ. 3 వేల కోట్ల భూదందా జరిగిందని ఆరోపణ వస్తే ఆధారాలతో స్పందించాల్సింది పోయి దౌర్జన్యంగా అక్రమ కేసు పెట్టి, సెల్‌ఫోన్‌ను సీజ్ చేయడం ఏంటి రేవంత్ రెడ్డి గారు అని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. అంటే కుంభకోణం బరాబర్ జరిగిందన్న మాట. దాని నుండి ప్రజల దృష్టి మరల్చడానికే తమ యువనేత, తెలంగాణ పోరాట యోధుడు మన్నె క్రిశాంక్ ఫోన్ సీజ్ చేశారు. దీన్నే పోలీసు భాషలో అంటరు. ఈ గ్యాంగ్‌లు బ్యాంకుల ముందు తచ్చాడుతూ ఖాతాదారుల మీద రంగు చల్లి వాళ్ల పైసలనెత్తుకొని పారిపోతారు. ఈ గ్యాంగ్‌లు నేడు తెలంగాణలో రాజ్యమేలుతున్నవి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.





# ఈ ఫొటో తప్పని నిరూపించగలరా..?

### సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ లీడర్ మన్నె క్రిశాంక్ సవాల్

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ సవాల్ విసిరారు. చిత్రపురి సొసైటీలో రూ. 3 వేల కోట్ల భూదందాకు పాల్పడిన అనుముల మహానంద రెడ్డికి తనకు ఏం సంబంధం లేదని రేవంత్ రెడ్డి నిరూపించగలరా..? అని క్రిశాంక్ సవాల్ చేశారు. ఈ భూదందాకు సంబంధించిన పోస్టు పెట్టినందుకు మన్నె క్రిశాంక్‌పై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, ఆయన ఫోన్‌ను సీజ్ చేశారు.

ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. చిత్రపురి సొసైటీలో రూ. 3 వేల కోట్ల భూదందా చేసిన అనుముల మహానంద రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి సంబంధం ఉందని ఆధారాలు ఉన్నాయి. దమ్ముంటే ఇది తప్పని రేవంత్ రెడ్డి కోర్టుకి వచ్చి నిరూపించగలడా? అని సవాల్ చేశారు. ఆయన ఎవరో మాకు తెలియదు.. ఆయనను అసలు చూడనే చూడలేదు అని వాదిస్తున్నారు. ఆయనతో పరిచయమే లేకపోతే, ఆయనను చూడకపోతే ఈ ఫొటోలు ఎలా వస్తాయి..? రేవంత్ రెడ్డికి చాలెంజ్ చేస్తున్నా.. కోర్టుకు వచ్చి.. ఈ ఫొటో తప్పని నిరూపించగలరా..? సుప్రీంకోర్టు, హైకోర్టు.. ఏ కోర్టుకైనా సరే వెళ్దాం అని క్రిశాంక్ సూచించారు.

మేమే కాదు.. చిత్రపురి సాధన సమితి వారు కూడా ఈ భూదందాపై గతంలో ప్రశ్నించారు. ఈ భూదందాలపై మాజీ గవర్నర్ తమిళిసైకి కూడా చిత్రపురి సాధన సమితి వారు ట్వీట్ చేశారు. రూ. 3 వేల కోట్ల కుంభకోణం జరిగిందని తెలిపారు. చిత్రపురి సిటీపై కేసులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో ప్రశ్నించిన వాటిపై మళ్లీ మేం ప్రశ్నించినందుకు మా మీద కేసు నమోదు చేశారు. ఫోన్‌ను కూడా సీజ్ చేశారు అని మన్నె క్రిశాంక్ పేర్కొన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
22-03-2024 శుక్రవారం

# తల్లి మంచి చెప్పడమే నేరమైంది ఆత్మహత్య చేసుకున్న కొడుకు

**బంజారాహిల్స్, నేటిధాత్రి:**
బంజారాహిల్స్, ఖాళీ తిరగకుండా ఏదైనా పనిచేసుకోవచ్చు కదా అంటూ తల్లి మందలించడంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిలింనగర్ రోడ్ నెం 9లోనిఅంబేద్కర్‌నగర్‌లో నివాసం ఉంటున్న శనిగరం కిరణ్(20) ఏ పనిచేయకుండా స్నేహితులతో కలిసి తిరుగుతుంటాడు. ఏదైనా పని చేసుకోవాలంటూ చాలాసార్లు తల్లి జ్యోతితో పాటు కుటుంబసభ్యులు అతడికి చెప్పినా వినిపించుకోకపోవడంతో పాటు గొడవలకు దిగేవాడు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంటికి వచ్చిన కిరణ్‌ను మరోసారి తల్లి మందలించింది. అర్ధరాత్రి దాకా ఎందుకు ఇలా తిరుగుతున్నావంటూ ప్రశ్నించగా తల్లితో తీవ్రస్థాయిలో గొడవకు దిగిన కిరణ్ గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. అరగంట తర్వాత తల్లి జ్యోతి గదిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకున్న కిరణ్ కనిపించాడు. స్థానికుల సాయంతో అతడిని కిందకు దింపి అపోలో జనరల్ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఉదయం జ్యోతి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు!!

- తరలి రానున్న భక్తజనం!!
- బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చైర్మన్ సాన మారుతి!!



**ఎండపల్లి, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నాటి నుండి నేటి వరకు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి



బ్రహ్మోత్సవాలు అశేష భక్తజనం మధ్యలో బ్రహ్మాండంగా జరుపుకోవడం జరుగుతుంది అలాగే ఈ సంవత్సరం కూడా శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలి వచ్చే భక్తజనులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ను అవిష్కరణ చేసి,అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సాన మారుతి మాట్లాడుతూ, శ్రీ వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవాలు,ప్రజా ప్రతినిధులు ,భక్త జనం గ్రామ యువత అందరి సహకారంతో,ప్రముఖ ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు సమక్షంలో భక్తజనులను ఆకట్టుకునే విధంగా దేవుని సైతం మెప్పించే విధంగా తమ పూజ విధానం ఉంటుందని భక్తుల నమ్మకం అలాగే గురువారం రోజున కళ్యాణ మహోత్సవంతో ప్రారంభమై మంగళవారం వరకు వారం రోజులు హోమాలు, పూజలతో, అశేష భక్త జనుల్ని ఆకట్టుకుంటాయి,పూర్వకాలం నుండి చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను తిలకించి దేవుని వేడుకుంటే అనుకున్న పనులు, కోరికలు నెరవేరుతుందని, వెంటనే కోరికలు తీర్చే వేణుగోపాలస్వామిగా ప్రసిద్ధి కొంతమంది భక్తుల అభిప్రాయం నమ్మకం, ఈ ఆలయానికి ప్రతి రోజు మహిళా భక్తుల పూజలు , భక్తుల్లో విశేష ఆదరణ లభిస్తుంది, అలాగే వివిధ దాతల సహకారంతో రాబోయే సోమవారం రోజున ఉదయం ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహిస్తారని,అదే రోజు సాయంత్రం రథోత్సవం కార్యక్రమం ఉంటుందని,భక్తులందరూ విచ్చేసిస్వామి వారి కరుణ కటాక్షం పొంది స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అని ఆలయ పాలక మండలి సభ్యులు కోరుతున్నారు, ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సానా మారుతి,ఉపాధ్యక్షులు గుండ గంగయ్య,కోశాధికారి రేణిగుంట శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి బుర్ర సాయి కుమార్,మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, భక్తులు పాల్గొన్నారు,

# కల్వర్టు బిల్లు జేబులు నింపుకునే కాంట్రాక్టర్ పని ఆపిండా...?

- గత ప్రభుత్వ హయాంలోనే బిల్లు పొందిండా...?
- కల్వర్టు అసంపూర్తి నిర్మాణానికి, పనుల జాప్యానికి కాంట్రాక్టరే కారణమా...?
- కల్వర్టుకు దూరమైన అప్రోచ్ రోడ్డు
- కల్వర్టు కష్టం తీర్చాలని అమరవాది గ్రామ ప్రజల విన్నపం.



అసంపూర్తిగా కల్వర్టు, అప్రోచ్ రోడ్డు పనులు...

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డు అమరవాది గ్రామ ప్రజల చిరకాల వాంఛ అయిన అమరవాధి-మంచిర్యాల రహదారి మధ్యలో కల్వర్టు కు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ కల్వర్టు నిర్మాణానికి సుమారు 35 లక్షల నిధులను విడుదల చేయించి కల్వర్టు నిర్మాణానికి స్థానిక మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లతో భూమి పూజ చేయించారు. అనంతరం కల్వర్టు నిర్మాణ పనులు కొంతమేరకు జరిగాయి. కల్వర్టు నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలోనే బిల్లును కూడా కాంట్రాక్టర్ పొందినట్లు తేటతెల్లమవుతుంది. నిర్మాణం కొంతమేర



5 వ వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్...



మున్సిపల్ ఏఈ అచ్యుత్...

పూర్తయినప్పటికీ అప్రోచ్ రోడ్డు పనులు ఆగడం వలన ఆంతర్యం ఏమిటో అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గత కొన్ని రోజులుగా కల్వర్టు నిర్మాణ పనులు జరగకపోవడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ బిల్లులు లేపి పని ఆపిండా అనే సందేహం సైతం వ్యక్తం అవుతుందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామ ప్రజలు కాంట్రాక్టర్ తో చరవాణి ద్వారా సంప్రదించగా నిర్మాణ పనులు త్వరలో చేస్తామని రోజులు దాటవేస్తున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. పనుల జాప్యానికి కాంట్రాక్టరే ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు.

**5 వ వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్ ను వివరణ కోరగా...**

గత ప్రభుత్వ హయాంలో సుమారు 35 లక్షల రూపాయలతో అమరవాది నుండి మంచిర్యాలకు వెళ్లే రహదారి మధ్యలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనులు ఆలస్యం జరుగుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్ కు ఏ సందర్భంలో ఫోన్ లో సమాచారం అందించినా సరే పనులు త్వరలోనే మొదలు పెడతామని చెబుతున్నారే తప్ప పనులు మాత్రం గత నాలుగు నెలల నుండి జరగడంలేదని అన్నారు. పనుల ఆలస్యం వల్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

**మున్సిపాలిటీ ఏఈ అచ్యుత్ ను వివరణ కోరగా....**

5 వ వార్డులో కల్వర్టు పనులు, అప్రోచ్ రోడ్డు పనులు గత కొన్ని రోజులుగా జరగడంలేదని మా దృష్టికి కూడా వచ్చిందని ,కాంట్రాక్టర్ పదే పదే పనులు చేసేందుకు బిల్లులు ఆమోదించాలని కోరుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయం యొక్క అధిక పని భారం వలన కాంట్రాక్టర్ కు బిల్లులు ఎంతవరకు వచ్చాయో చూడలేకపోయానని, వారం రోజులలో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని అన్నారు.

# బైక్ ప్రమాదంలో యువకుని మృతి

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామశివారులో మంగళవారం రాత్రి 11గం.లకు జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన అల్వాల రాకేష్(21) అనే యువకుడు మృతి చెందినట్టు, ప్రస్తుతం రాగుల అరవింద్ కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని రామడుగు ఎస్సై సురేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలరావుపేట గ్రామానికి చెందిన స్నేహితుడు రాగుల అరవింద్(24)తో కలిసి రాకేష్ గ్రామంలో జన్మదిన వేడుకలలో పాల్గొన్న అనంతరం చొప్పదండి మండల కేంద్రంలోని దాబాలో డిన్నర్ చేయడానికి ఇద్దరూ మోటార్ సైకిల్ నంబర్ టిఎస్ 7హెచ్ ఎక్స్ 9774పై వెళ్లారు.



వెంకట్రావుపల్లి గ్రామశివారులోని మూలమలుపువద్ద బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో రాకేష్ తో పాటు అరవింద్ ల తలలకు, శరీరంలోని ఇతర భాగాలకు గాయాలయ్యాయి. వెనకాల వస్తున్న బంధువులు క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రాకేష్ మృతి చెందారని వైద్యులు తెలిపారని, మృతుని తల్లి అల్వాల రాజేశ్వరి(47) పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేందర్ తెలిపారు.

# పెద్దమ్మ జాతర వాల్ పోస్టర్ విడుదల

**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**
ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ జాతర 32వ వార్షికోత్సవం సందర్భంగా వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ మర్చి 29 నాడు పెద్దమ్మ కళ్యాణం మరియు సాయంత్రం బోనాలు సమర్పిస్తారు రాత్రి ఒగ్గు కథ కార్యక్రమం, మార్చి 30 నాడు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం బండ్ల ఊరేగింపు మరియు గావు కార్యక్రమం ఉంటాయని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరుతున్నాము, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సదర్ సంఘం అధ్యక్షులు పోచమ్మ సిద్ధిరాములు ఉపాధ్యక్షులు రేడ్డమైన నరేష్, ప్రధాన



కార్యదర్శి భూమ రమేష్ కోశాధికారి దేవుని నర్సింలు మరియు సలహాదారులు బండి ఆనంద్, అక్కల మల్లేశం, ముదిరాజ్ యూత్ అధ్యక్షులు చిలుక రమాకాంత్ కౌన్సిలర్ చిలుక గంగాధర్, కౌన్సిలర్ దేవుని జయరాజు మరియు చింతల నరేష్ పోచమ్మల గణేష్ మరియు చిలక విరాట్ పోచమ్మల భాను చింతల రాకేష్ దేవుని పవన్ ముదిరాజ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది

# కవాతు నిర్వహణ



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర, వెలిచాల గ్రామాలలో చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్, రామడుగు ఎస్సై సురేందర్ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా రహదారిపై ప్రయాణిస్తున్న పలువాహనాలను తనికి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులున్నా సమాచారం అందజేస్తే చర్యలు తీసుకోకపోవడం జరుగుతుందని తెలిపారు.

# మండలంలో జరిగే ఎల్లమ్మ సిద్ధోగా కార్యక్రమానికి హాజరు కావాలి

**తంగళ్ళపల్లి నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో నిర్వహించబోయే ఎల్లమ్మ సిద్దోగానికి హాజరుకావాలని గ్రామ పెద్దలు ప్రజలు స్థానిక జెడ్పిటిసి మంజుల లింగారెడ్డిని వారి ఇంటికి వెళ్లి వారిని కలిసి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు ఇట్టి విషయాన్ని స్వాగతించిన మంజుల లింగారెడ్డి గ్రామంలో జరగబోయే కార్యక్రమానికి కచ్చితంగా వస్తారని తన వంతుగా ఏదో చేస్తానని ఈ సందర్భంగా తెలియ జేశారు ఇట్టి



కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాన్కూర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం సదస్సు నిర్వహణ

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని కాన్కూర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్షం పథకం పై అవగాహన సదస్సు జరుపబడింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మనెమ్మ మాట్లాడుతూ పోషణ పక్షం పథకం ముఖ్య ఉద్దేశం ఏమంటే గ్రామీణ పట్టణ ప్రాంత మహిళలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వాళ్ళ ఆరోగ్యం పై శ్రద్ధ ఎలా వహించాలి, పోషకాలతో నిండిన ఆహార నియమావళిని ఎలా రూపొందించుకోవాలి, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలన్నింటినీ కలిపి ఈ పోషణ పక్షం పథకాన్ని ప్రభుత్వం రూపొందించిందని,పోషణతో కూడిన ఆహారం తీసుకోవాలని, చిరుధాన్యాలు తీసుకోవడం చాలా ముఖ్యమని, కుటుంబంలో



అందరీ ఆరోగ్యం పై శ్రద్ధ చూపే స్త్రీలు తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తుంటారని, అలా చేయకుండా జాగ్రత్త వహించాలని, ప్రతిరోజు సమయానికి పౌష్టికాహారాన్ని తీసుకున్నపుడే గర్భంలో శిశువులైన,పాలు తాగే పిల్లలైన ఆరోగ్యకరంగాఎదుగుతారని, ఆహారంతో పాటు రోజు వైద్యులు సలహా మేరకు చిన్న చిన్న వ్యాయామాలు, దినచర్యలో మార్పులు తప్పకుండా చేసుకోవాలని, క్రమం తప్పకుండా ఆసుపత్రికి వెళుతూ సక్రమంగా మందులు వాడాలని, వైద్యులు తెలిపిన జాగ్రత్తలను పాటించి సుఖప్రసవాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మనెమ్మా, ప్రాథమిక పాఠశాల టీచర్ దివ్య, ఆశ కార్యకర్త సునీత మరియు బాలికలు, పాఠశాల పిల్లలు, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# నిన్నటివరకు బీఆర్ఎస్

## నేడు కాంగ్రెస్ లోకి చేరుతున్న నాయకుల సంఖ్య

- రోజు పెరిగిపోతుంది:జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ,100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు పూర్తి చేస్తూ,రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రతి సమావేశంలో అమలు చేస్తున్నా రని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో అందరికీ మేలు జరిగే విధంగా కొనసాగుతున్న పరిపాలన చూస్తూ, నిన్నటి వరకు భారత రాష్ట్ర సమితిలో దశాబ్దం పాటు వాటిని విడిచి పెట్టకుండా కొనసాగిన టిఆర్ఎస్ నాయకులంతా ఒ క్కొక్కరిగా కాంగ్రె స్ పార్టీలోకి చేరిపో తుండడం గమనార్హం.గురువారం రోజు 124 డివిజన్ ఆల్విన్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్న వారి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.గడచిన రాజకీయ జీవి తంలో నాతో పాటు ప్రయాణించిన బిఆర్ ఎస్ నాయకులకు,కార్యకర్తలకు,శ్రేయోభి లాషులకు ప్రత్యేకమైన ధన్యావాదాలు తెలియజేశారు.నేడు పలువురు పార్టీలో చేరినట్లు జగదీశ్వర్గౌడ్ మీడియా మిత్రు లతో చెప్పారు.

# ఎల్లమ్మ సి దో గా కార్యక్రమానికి ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు

**తంగళ్ళపల్ల, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో జరిగే ఎల్లమ్మ సిదొ గాకార్యక్రమానికి హాజరు కావలసిందిగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ నీ క్యాంపు కార్యాలయంలో కలిసిరావాలని ఆహ్వానించారు దీనికి స్పందించిన తప్పకుండా వస్తాను అని అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వీరి వెంట గౌడ సంఘం నాయకుడు తదితరులు ఉన్నారు



# ప్రజా ప్రతినిధులతో కలిసి క్యాంపుకు వెళ్లిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి నేటిదాత్రి:**
ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి కి మద్దతుగా వనపర్తి నియోజకవర్గానికి చెందిన జెడ్పిటిసిలు ఎంపిటి సి లు మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి క్యాంపు కు వెళ్లారని మీడియా సెల్ ఇంచార్జ్ నందిమల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు ముందుగా బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించార ని అశోక్ తెలిపారు




# ఉపాధిహామీ పనుల్లో బయల్పడిన విగ్రహాలు!!

## పూజలు చేస్తున్న ప్రజలు!!!





**ఎండపల్లి, నేటిధాత్రి:** ఉపాధి హామీ పనుల్లో విగ్రహాలు బయటపడి , భక్తులు తరలి వచ్చిన సంఘటన చోటు చేసుకుంది , ఎండపల్లి మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు గురువారం ఎల్కలదేవి గుట్టకు కందకాలు తవ్వుతుండగా, శివుడు,హనుమాన్ గదా ,పోచమ్మ దేవుళ్ళను పోలిన విగ్రహాలు బయటపడ్డాయని సుమారుగా 15 విగ్రహాలు వరుసగా బయల్పడినట్లు ఉపాధి హామీ సహాయ కులు అసిస్టెంట్ జుంజుపెల్లి సురేష్ తెలిపారు. కాగా ఈ విగ్రహాలకు ఉపాధిహామీ కూలీలు పెద్ద ఎత్తున పూ జలు నిర్వహిస్తున్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
22-03-2024 శుక్రవారం



# కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ సిబ్బంది

**నేటిధాత్రి, వరంగల్:**

మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడేను బల్లియాకు చెందిన ఆఫీస్ సబార్డినేట్స్ కార్యవర్గ సభ్యులు గురువారం ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి మోరే రమేష్, సురేష్, రాజు తదితరులు ఉన్నారు.



# ఉపాధి పనిదినాలను పెంచండి

➤డిఆర్ డిఓ నాగ పద్మజ

**శాయంపేట, నేటిధాత్రి:**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కేంద్రంలో డిఆర్డిఓ నాగ పద్మజ ,అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ రావు ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మండలంలో రివ్యూ సమావేశంలో పాల్గొనడం జరిగింది ఇట్టి సమావేశం ముఖ్య ఉద్దేశం మండలంలోని అన్ని జిపి నర్సరీలో మొక్కలు 100% జర్మినేషన్ ఉండాలని ప్రతి గ్రామంలో రేపటినుండి 100 మంది కూలీలతో పని చేయించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఏప్రిల్ ఫస్ట్ నుండి ప్రతి జిపిలో 150 చొప్పున పని చేయించాలని చెప్పడం జరిగింది మరియు జిపి కార్యదర్శిలు సిబ్బంది అందరు సహకారంతో మండలాన్ని పురోగతిలో ముందుకు తీసుకు వెళ్లాలని చెప్పడం జరిగింది ఇట్టి సమావేశం ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సమావేశంలో ఏపీవో ,ఈసీ టిఏఎస్, పిఎస్, ఎఫ్ఏఎస్ లు పాల్గొనడం జరిగింది.



# చేనేత కార్మికులను పట్టించుకునే నాధుడే లేడా

➤చేనేత కార్మికుల రాత మార్చేది ఎవరు!

➤పాలన మారిన కూడా చేనేత కార్మికుల రాత మార దా!

**శాయంపేట, నేటిధాత్రి:**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో చాలామంది పనిచేస్తున్నారు. మనిషి జీవించాలంటే నీరు ప్రధానం ప్రపంచానికి ఆహారానందించే రైతన్న ఎంత అవసరమో వస్త్రాలను నేసే నేతన్న కూడా అంతే అవసరమనడంలో అతియోక్తి లేదు. మనిషి పుట్టినప్పటి నుండి మరణించేంతవరకు బట్టల ఆవశ్యకత గురించి ప్రత్యేకంగా చెప్పడం అవసరం లేదు. మానవాళికి వస్త్రాన్ని అందించడమే కాకుండా అగ్గిపెట్టెలో పెట్టే ఆరడుగుల చీరను కూడా నేసి ప్రపంచాన్ని అబ్బురపరిచిన చరిత్ర మన చేనేత కళాకారులది చేతి నైపుణ్యంతో అందమైన చీరలను సృష్టించడం నేతన్నకు మారుపేరు. భారతీయత సంస్కృతిక కళలతో ఒకటైన చేనేత కళ ప్రపంచానికి ఆదర్శం మరియు మన దేశానికి గర్వకారణం.






## చేనేత కార్మికుల కన్నీటి గాధ.

మానవాళికి వస్త్రాన్ని అందించిన నేతన్న బతుకు నేడు ఆధునిక యంత్రాలతో పోటీ పడలేక చిత్రమైంది మువ్వన్నెల జెండా నేసిన నేతలకు నేడు చేయూత కరువైంది సనాతన సంప్రదాయాలకు కనుమరుగవుతున్న తన సంప్రదాయ వారసత్వ వృత్తిని కలల కాపాడుకుంటున్న నేతన్న కలతప్పిపోయిన బ్రతుకు కీడుస్తున్నాడు. మొదటినుంచి చేనేత గొప్పదనాన్ని ఉపన్యాసాలు నుంచే చాలామంది నాయకులు వారి జీవితాలను బాగు చేసే బాధ్యత నుంచి మాత్రం తప్పించుకుంటున్నారు మూడు పూటలా కష్టపడే నేతన్న నేడు తన బిడ్డలకు ఒక్క పూట కూడా కడుపునిండా తిండి పెట్టలేకపోతున్నారు అలాంటి పరిస్థితులు రావద్దని సూరత్, భీమండి, సిరిసిల్లకు వలసలు పోతున్నారు గంటల తరబడి కష్టపడి పనిచేస్తున్నారు. అప్పులు తీర్చలేక కుంటు పడుతున్న నేతన్నను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.

## ఎదుర్కొంటున్న సమస్యలు

కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో సరైన నిధులు కేటాయింపులకు లేకపోవడం, వృత్తిని నమ్ముకుని జీవనం సాగించే నేతన్న లు వారు తయారు చేసిన లుంగీలు, చెద్దర్లు టవల్స్ నేసి చేనేత సహకార సంఘానికి అందిస్తున్నారు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఉపాధి కల్పించలేకపోవడం తీవ్రస్థాపన గురవుతున్నారు.

## ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

కింద ప్రభుత్వం చేనేత పై విధించిన జిఎస్టి రద్దు చేయాలి సహజసిద్ధమైన నూలు చేనేత వస్త్రాలను జిఎస్టిలో మినహాయించకపోతే నేతన్నలకు ఉపాధి పూర్తిగా తగ్గిపోతుంది బడ్జెట్లో సరైన నిధులు కేటాయించి చేనేత కార్మికుల మీద దృష్టిపెట్టాలి. రాజ్యాంగ ప్రకారం చేనేత కార్మికులకు స్వయం ఉపాధి కల్పించాలి అంతరించిపోతున్న చేనేత కలను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిదీ చేనేత వస్త్రాను దరిద్దాం నేతన్నలు కాపాడుకుందాం.

## రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానన్న ముఖ్యమంత్రి వాగ్దానం ఎప్పుడెప్పుడా నెరవేరుతుందని నేతన్నలు 1000 కన్నులతో ఎదురుచూస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చుకున్నట్లైతే చేనేత రంగం అభివృద్ధి చెందడమే కాక వారి పార్టీకి కూడా మంచి పేరు లభిస్తుందని చేనేత కార్మికులను వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సమస్యలు గుర్తించి సమస్యలను రూపు మాపేందుకు పటిష్టమైన ప్రణాళికను రూపొందించి ఆదుకోవాలని చేనేత కార్మికులు కోరుకుంటున్నారు.

# బీజేపీ మండల నాయకులతో సమావేశం నిర్వహించిన కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల



**పరకాల, నేటిధాత్రి:**

హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో గురువారం రోజున బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టరు పగడాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రానున్న పార్లమెంటు ఎలక్షన్ లో బీజేపీ గెలుపు గురించి పరకాల మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్ లల్లో బీజేపీ అభ్యర్థిని అధిక మెజారిటీ తో గెలిపించాలని అందుకు గ్రామస్తాయి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండలం అధ్యక్షులు ముష్కే దేవేందర్,మండల నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్యులు భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగును సందర్శించిన జిల్లా కలెక్టర్

**ముత్తారం, నేటిధాత్రి:**



ముత్తారం మండల కేంద్రంలోని ఆయిల్ ఫామ్ సాగును జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముజామిల్ ఖాన్ రైతులతో కలిసి ఆయిల్ ఫామ్,ఖర్జూర పంటలో దిగబడుల గురించి చర్చించారు. మిర్చి,వరి ఇతర పంటలో లాభాలు లాభదాయక పంటల గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,ఎంఏఓ శ్రీకాంత్,తాసిల్దార్ సుమన్,ఏఈఓ శ్రీలేఖ,రైతులు కళ్యాణపు రాయమల్లు,సుధతి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఎండపల్లి నేటిధాత్రి:**

వెల్గటూర్ మండలం లోని కోటిలింగాలలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు జగిత్యాల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మరియు ఎస్సై ఉమా సాగర్ తో సామాజిక అంశాల పైన మరియు విద్యార్థులు క్రిమినల్ కేసులలో ఇన్వాల్వ్ అయితే ఎదుర్కొనే సమస్యల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది

# భద్రాచలంలో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

▶▶కోరుతూ జూన్ మొదటి వారంలో చలో ఇందిరాపార్క్

రాళ్ళగూడెంలో మడకం మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశం

**భద్రాచలం, నేటిదాత్రి:**



గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ కరపత్రాలను విడుదల చేస్తూ ఆదిమ జాతులకు మరింత చైతన్యం సంఘటితంగా రాణించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వారసులను తీర్చిదిద్దేందుకు గోండ్వానా భూభాగంలో భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి ఆదిమ జాతుల విద్యార్థులను న్యాయ శాస్త్రంలో ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము భద్రాచలం బిఈడి కళాశాల తరహాలో ఒక న్యాయ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ఆదివాసి విద్యార్థులు సుదూర ప్రాంతాలైన హైదరాబాదు వరంగల్ వంటి నగరాలలో చదువు కోటానికి పోకుండా ఈ ప్రాంతంలో న్యాయ కళాశాల ఉంటే చదవటానికి ఆస్కారం ఉంటుందని అన్నారు జూన్ మొదటి వారంలో చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విద్యావంతులు మేధావులు ప్రజాసంఘాలు విద్యార్థులు మద్దతు పలకాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కాటెబోయిన సంతోష్ కొప్పుల రమేష్ కనితి కన్నారావు మడకం కృష్ణార్జునరావ్, చింతకాయల సుధాకర్, కొప్పుల ఉదయ్, కుమార్ కొర్స రాజేష్ ,మడి మధు ,మడి మురళి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

**గొల్లపల్లి నేటి, ధాత్రి:**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ లో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణి స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ మమత మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, మునగ, బీట్రూట్, రక్తహీనత సహినంగా ఉన్నవారు తీసుకుంటే అభివృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటారని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు తెలపడం జరిగింది. అంగన్వాడి టీచర్ సైన్ల రజిత మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి లబ్ధిదారులు బాలామృతం, కోడిగుడ్లు, తీసుకొని అర్హులైన వారందరూ అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, అంగన్వాడి టీచర్ సైన్ల రజిత, పంచాయతీ కార్యదర్శి మహేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, ఆశా కార్యకర్తలు లత, జమున, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.


# ఏప్రిల్ 8న సంపూర్ణ సూర్యగ్రహణం ఆ దేశంలో అంధకారం

**న్యూయార్క్, నేటిదాత్రి:**

వచ్చే నెల 8న ఖగోళంలో అద్భుతం జరుగనుంది. ఈ ఏడాది మొదటి సంపూర్ణ సూర్యగ్రహణం ఆ రోజున సంభవించనుంది. సాధారణంగా భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహణం ఏర్పడుతుంది. అప్పుడు కొంత సమయం చీకటిగా మారుతుంది. అయితే భూమి, సూర్యునికి మధ్య వచ్చిన చంద్రుడు వృత్తాకారం సూర్యుడిని పూర్తిగా కప్పేస్తే సంపూర్ణ సూర్యగ్రహణం సంభవిస్తుంది. దీనికారణంగా సూర్యుని కిరణాలు భూమిని చేరుకోలేవు. దీంతో కొన్ని ప్రాంతాల్లో








పూర్తిగా అంధకారం ఏర్పడుంది. ఏప్రిల్ 8న రానున్న సూర్యగ్రహణం వల్ల అమెరికాలోని చాలా ప్రాంతాల్లో చీకటి కమ్ముకోనుంది. దీంతో వందలాది స్కూళ్లకు ఇప్పటికే సెలవులు ప్రకటించారు. గతేడాది అక్టోబర్ 14న ఏర్పడిన రింగ్ ఆఫ్ ఫైర్ తర్వాత వస్తున్న ఈ సంపూర్ణ సూర్యగ్రహణాన్ని వీక్షించడానికి ప్రజలు సిద్ధమవుతున్నారు. మెక్సికోలో ప్రారంభం కానున్న సంపూర్ణ సూర్యగ్రహణం.. అమెరికాలోని టెక్సాస్, ఓక్లాహోమా, అర్కాన్‌సాస్, మిస్సోరి, ఇల్లినాయిస్, కెంటకీ, ఇండియానా, ఓహియో, పెన్సిల్వేనియా, న్యూయార్క్, వెర్మాంట్, న్యూ హ్యాంప్‌షైర్, మైన్ రాష్ట్రాల మీదుగా కెనడాకు తరలనుంది. దీంతో ఈ రాష్ట్రాల్లో గ్రహణ సమయంలో పూర్తిగా చీకట్లు కమ్ముకోనున్నాయి. అదేవిధంగా టెన్నెస్సీ, మిచిగాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం కనువిందు చేయనుంది. గత 50 ఏళ్లలో ఇదే సుదీర్ఘ సూర్యగ్రహణం. భారత కాలమానం ప్రకారం ఏప్రిల్ 8న తేదీ అమావాస్య తిథి రాత్రి 9.12 గంటలకు సూర్యగ్రహణం ప్రారంభమై తెల్లవారు జామున 1.25 గంటలకు ముగియనుంది. అంటే ఈ గ్రహణం మొత్తం సమయం 4 గంటల 39 నిమిషాల పాటు ఉండనుంది. దీంతో ఏప్రిల్ 8న సంభవించే సూర్యగ్రహణం ఈ సంవత్సరంలోనే అత్యంత సుదీర్ఘమైన సూర్యగ్రహణం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతేకాదు సంపూర్ణ సూర్యగ్రహణ అద్భుతమైన దృశ్యం 50 సంవత్సరాల క్రితం కనిపించింది. ఇప్పుడు ప్రజలు ఈ సంవత్సరం మళ్లీ చూడగలరని అంటున్నారు. అయితే ఇది భారత్‌లో కనిపించదు. గతేడాది అక్టోబర్ 14న ఏర్పడిన సంపూర్ణ సూర్యగ్రహణానికి ఓ ప్రత్యేకత ఉంది. సూర్యగ్రహణం సమయంలో అత్యంత అరుదుగా ఏర్పడే 'రింగ్ ఆఫ్ ఫైర్' (ఉంగరం ఆకృతిలో సూర్య వలయం) ఆకాశంలో ఆవిష్కృతమైంది. ఇది అమెరికా, మెక్సికో సహా దక్షిణ, మధ్య అమెరికాలోని పలు దేశాల్లో మాత్రమే కనపడింది. ఈ దేశాల్లో 'రింగ్ ఆఫ్ ఫైర్' చివరిసారి 2012లో కనిపించగా, తర్వాత 2046లో రానుంది.

# అరుణాచల్ భారత్‌లో అంతర్భాభాగమే.. చైనాకు తేల్చిచెప్పిన అమెరికా



**వాషింగ్టన్, నేటిధాత్రి:** అరుణాచల్ ప్రదేశ్‌లో భారత్‌లో భాగమేనని అమెరికా మరోసారి స్పష్టం చేసింది. అరుణాచల్‌ను తాము భారత భూభాగంగా గుర్తిస్తున్నామని వెల్లడించింది. అరుణాల్‌ను దక్షిణ టిబెట్‌గా (జాంగ్నాన్) అభివర్ణిస్తున్న చైనా.. అది తమదేనంటూ ఆ దేశ సైన్యం ఇటీవల ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా వాషింగ్టన్ గుర్తిస్తున్నదని అమెరికా రక్షణ శాఖ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ ప్రకటిం చారు. సైన్యం లేదా పౌరులు వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) అవతల ఆక్రమణలకు పాల్పడటానికి ఎలాంటి ప్రయత్నా లు చేసినా తాము దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ మొండిగా వ్యవహరిస్తూ వస్తున్న చైనా.. తన వక్రబుద్ధిని బయటపెట్టింది. ఇటీవల ప్రధాని మోదీ సేలా సొరంగ మార్గాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. దీనిపై చైనా రక్షణ మంత్రిత్వ శాఖ అభ్యంతరం వ్యక్తంచేసింది. జాంగ్నాన్ తమదేని, సేలా సొరంగాన్ని భారత్ చట్టవిరుద్ధంగా స్థాపించిందంటూ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కల్నల్ జాంగ్ షియాగాంగ్ గత శుక్రవారం వ్యాఖ్యానించారు. అయితే దీనిపై భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చైనా ప్రకటన అసంబద్ధమైనదని, అరుణాచల్ ఎప్పటికీ భారత్‌లో భాగమేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా గుర్తిస్తున్నామని అమెరికా తాజాగా ప్రకటించింది.

# జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
జడ్చర్ల స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ ని అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా మరియు విద్యాకేంద్రం లో అంతర్జాతీయ ఆటవీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడెమీ అసిస్టెంట్ కోర్స్ కోఆర్డినేటర్ శ్రీ వంశీకృష్ణ పాల్గొన్నారు. వీరిని గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య పర్యావరణ హిత బొకేతో స్వాగతం పలికారు. ఆయనతో పాటుగా అకాడెమీ లో శిక్షణ పొందుతున్న 35 మంది అటవీక్షేత్రాధికారులు తెలంగాణ బొటానికల్ గార్డెన్ సందర్శనార్థం విచ్చేసారు. గార్డెన్ లోని వివిధ భాగాలను సందర్శించి అంతరించి పోతున్న సీతా అశోక మొక్కను నాటి నీళ్లు పోశారు. లాబ్ లో ఉన్న పాములను అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన హెర్బేరియం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ మాట్లాడుతూ అడవులే మానవాళికి రక్ష అని, అడవుల నుండి మానవాళికి అవసరమైన ఆహారం, ఔషధము, కలప ఇతర సామాగ్రితో పాటు జీవించడానికవసరమయ్యే ఆక్సిజన్ ను అందిస్తాయన్నారు. వాటిని సంరక్షించుట మనందరి బాధ్యత అని తెలిపారు. గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య మాట్లాడుతూ అడవులను కాపాడే సైనికులు ఆటవీక్షేత్రాధికారులు అని, దేశ రక్షణ లో సైనికులు ఎలా కష్టపడుతున్నారో అలాగే వీరు కూడా అడవులను కాపాడుతున్నారని శిక్షణా ఆటవీక్షేత్రాధికారులనుద్దేశించి అన్నారు. 2012 నుండి ఐక్యరాజ్య సమితి వారు మార్చ్ 21 ని అంతర్జాతీయ అటవీ దినోత్సవం గా పరిగణించారని అప్పటి నుండి అనేక దేశాలు ఈ దినోత్సవం జరుపుతున్నాయన్నారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక అంశంతో ఈ దినోత్సవం జరుపుతున్నారు. ఈ సంవత్సరం అడవులు మరియు








ఆవిష్కరణలు: మెరుగైన ప్రపంచానికి కొత్త పరిష్కారాలు అనే నేపథ్యంలో జరుపుకుంటున్నాం. అనేక సమస్యలకు అడవులు పరిష్కారాన్ని చూపుతాయని తెలిపారు. అనంతరం శిక్షణా అధికారులు అక్షయ్ గైక్వాడ్, మనీషా లు మాట్లాడుతూ ప్రపంచ అటవీ దినోత్సవం రోజున తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. గార్డెన్ అభివృద్ధి చేసిన తీరు ఆకర్షించిందన్నారు. విద్యార్థుల పాత్రపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథి వంశీకృష్ణ మాట్లాడుతూ మేమంతా అటవీశాఖ లో పనిచేస్తున్నా ఎక్కువ అడవుల సంరక్షణ గురించి తెలుసుకోలేక పోతున్నాం అని, కానీ ఈ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్ ఒక్కటీ చూస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ఉన్న అడవులు చూసినట్టే అన్నారు. అంత అద్భుతంగా గార్డెన్ ఉందన్నారు. శిక్షణ పొందుతున్న అటవీ క్షేత్రాధికారులు వారి పాఠ్య ప్రణాళికలో భాగంగా అనేక అటవీ ప్రాంతాలు తిరిగినా ఇంత జ్ఞానం రాదని ఇక్కడ అనేక రకాల మొక్కలుండటం వల్ల ఉపయుక్తంగా ఉందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు సదాశివయ్య ముఖ్య అతిథిని సన్మానించారు. పొలికి చెట్టు ఫలాలు, విత్తనాలతో చేసిన మాలతో మరియు సలువాతో ఘనంగా సన్మానించారు. శిక్షణాధికారులు కళాశాల ప్రిన్సిపాల్ ను మెమోంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి రమాదేవి, వాలంటీర్లు రాహుల్, వీరంజనేయులు, మేఘన, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి

**భద్రాచలం, నేటిధాత్రి:**
చెట్లు భూమిపై ఉన్న అన్ని జీవులకు ఆక్సిజన్ అందిస్తాయి, జీవులు విడుదల చేసిన కార్బన్ డయాక్సైడ్ ను గ్రహిస్తాయి. అదేవిధంగా అడవులు నీటిని, గాలిని శుద్ధిచేస్తాయి. ఔషదాల తయారీకి ఉపయోగపడతాయి. ఇంత టి ప్రాముఖ్యత కలిగిన మొక్కలను పెంచడం అందరికీ ఆరోగ్యదాయకం. 2013 మార్చి 21 తొలిసారిగా ప్రపంచ అటవీ దినోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రీన్ భద్రాద్రి, భద్రాచలం వారు అభయాంజనేయ స్వామి పార్కు నందు మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలనీ మొక్కలను మనం కాపాడితే



అవి మనల్ని రక్షిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు బెల్లంకొండ రాంబాబు, కోశాధికారి విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు డా. గొళ్ళ భూపతి రావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, డా. కృష్ణ ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ టికెట్ దొమ్మటి సాంబయ్య కె కేటాయించాలి

♦ రాష్ట్ర మండల కో ఆప్షన్ ఫోరం అధ్యక్షులు రాజ్ మహమ్మద్.

**చిట్యాల, నేటిధాత్రి:**
వరంగల్ పార్లమెంట్ ఎస్సీ రిజర్వేషన్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకుడు దొమ్మాటి సాంబయ్య కి టికెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర మండల కో ఆప్షన్ ఫోరం అధ్యక్షులు మొహమ్మద్ రాజ్ మహమ్మద్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి ని కోరారు,వారు మాట్లాడుతూ 2004 నుండి దాదాపుగా 20 సంవత్సరాల క్రితం ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతోపోలీసు ఉన్నత అధికారిగాఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలలోకి వచ్చిన దోమ్మటి సాంబయ్య గెలుపు ఓటమితో సంబంధం లేకుండా అనునిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండుకుంటూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలకు సుపరిచితుడుగా కబడ్డీ క్రీడాకారుడిగా కాకతీయ యూనివర్సిటీ తరపున జాతీయస్థాయిలో ఛాంపియన్షిప్ సాధించిన ఆటగాడిగా మరియు వరంగల్ పార్లమెంటు లోని ఏడు నియోజకవర్గాలలో నీ శాసనసభ్యులతో మంచి సంబంధాలు కలిగి ఉన్న కాంగ్రెస్ నాయకుడిగా ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గశాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో ఉన్న సంబంధాలతో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఈ ప్రాంతంలో నుండి ఎక్కువ మెజారిటీతో గెలిచేందుకు అవకాశాలు ఉన్నాయి, ముఖ్యంగా మైనారిటీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 4% పర్సెంటేజ్ రిజర్వేషన్



తో పాటుగా ఎన్నో సంక్షేమ పథకాలను అందించినది కావున మైనార్టీ ప్రజలఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు అవకాశాలు ఉన్నాయి, కాబట్టి దొమ్మాటి సాంబయ్యకి వరంగల్ పార్లమెంట్ ఎస్సీ రిజర్వేషన్ టికెట్ కేటాయించలని ఒక ప్రకటనలో కోరారు.

# వనపర్తి లో 23న,జర్నలిస్ట్ డిమాండ్స్ డే

**వనపర్తి, నేటిదాత్రి:**
జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి నెల 23న దేశ వ్యాప్తంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఇచ్చిన 'జర్నలిస్ట్ డిమాండ్సడే' పిలుపును రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహించాలని, టీయూ డబ్ల్యూజే రాష్ట్ర శాఖ తెలిపారు. 23 న రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా లో ఉదయం 9.30 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుంది జిల్లా కేంద్రంలోని విలేకరులతో పాటు అన్ని మండలాల్లో ని విలేకరుల అందరూ జిల్లా కేంద్రానికి రాగలరని విజ్ఞప్తి,అనంతరం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల బాధ్యులకు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వినతి పత్రాలను అందించాలి. సకాలంలో హాజరు కావాల ని కోరారు

# బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు

- ▶▶ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు
- ▶▶ రాజకీయంగా నా ఎదుగుదలకు సహకరించిన గండ్ర వెంకటరమణారెడ్డితోనే నిత్యం నా ప్రయాణం
- ▶▶ మొగుళ్ళపల్లి జడ్పీటిసి జోరుక సదయ్య



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు వస్తున్న తప్పుడు కథనాలను నమ్మొద్దని, బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని, నా రాజకీయ ఎదుగుదలకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితోనే నిత్యం నా ప్రయాణమని మొగుళ్ళపల్లి జడ్పీటిసి జోరుక సదయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మొగుళ్ళపల్లి జడ్పీటిసి పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియా మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి నాయకత్వంలోనే తన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎంపీపీ, సర్పంచ్, మరియు జడ్పీటిసిగా అవకాశం ఇచ్చి గెలిపించుకున్నారన్నారు. మొగుళ్లపల్లి మండలంలో గడచిన కాలంలో అనేక అభివృద్ధి, కార్యక్రమాలు గండ్ర వెంకటరమణారెడ్డి చేసినవే అని గుర్తు చేశారు. గతంలో జరిగిన ఎన్నికల్లో నాయకులు లేకపోయినప్పటికీ ప్రజలు, కార్యకర్తలే వారధిగా నిలిచి తమ గెలుపులో కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గండ్ర వెంకట రమణారెడ్డి ఓటమిపాలైనప్పటికీ గ్రామాల్లో కార్యకర్తలకు అండగా నిలబడే ప్రయత్నం చేస్తున్నానన్నారు. అలాగే ప్రతిపక్షంలో ప్రజల పక్షాన నిలబడి, నమ్ముకున్న వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు టిఆర్ఎస్ పార్టీని వీడనన్నారు.

# మురికి కాలువలను శుభ్రం చేయండి కాలనీవాసులు

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ నుండి తాళ్లల్లోకి వెళ్లే రహదారి వైపు ఉన్న కాలనీలోని మురికి కాలువలు గత మూడు సంవత్సరాల నుండి శుభ్రం చేయడం లేదని, దుర్గంధం వెదజల్లుతు న్నాయని, దోమల బెడద ఎక్కువగా ఉందని మీమే మురికి కాలువలను శుభ్రంచేసుకుంటున్నామని స్థానికులు తమగోడును వెళ్లబోసుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని పోచమ్మ వాడ నుంచి వచ్చే మురుగు నీరు ఇక్కడి వరకు తరలివస్తాయని మూడు సంవత్సరాల నుండి తమ ఇంటి





ముందు ఉన్న మురికి కాలువలను శుభ్రం చేయక పోవడంతో మురికినీరు

నిల్వ ఉండడం వల్ల దుర్గంధం వెదజల్లుతు, దోమలతో సహవా సం చేసి వ్యాదులకు గురవుతున్నామని వాపోయారు. గతంలో ఉన్న సర్పంచ్, ప్రస్తుతం ఉన్న అధికారులుగాని మమ్ములను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం ఇప్పటికయినా సంబందిత అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వ ఉంచకుండా, దోమలను బెడదను నివారిం చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి

➤ పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్



**జైపూర్, నేటిధాత్రి:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు 24/7 పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజి) సూచించారు. గురువారం రోజు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ గోదావరిఖని లోని గోదావరి బ్రిడ్జి వద్ద చెక్ పోస్ట్ మరియు జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. ఎటువంటి అక్రమ రవాణా కార్యక్రమాలు జరగకుండా చూడాలని, ఎన్నికల సమయం కావడంతో వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని సూచించారు. 10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని సీపీ తెలిపారు. చెక్ పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావలిసిన అవసరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, కానిస్టేబులు తదితరులు ఉన్నారు.

# అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

**మంచిర్యాల, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు కొండు బానేష్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులు వడగళ్ళ వాన వలన రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని, అప్పులు చేసి వేసిన పంట అర్ధాంతరంగా ప్రకృతి విలయానికి ఆవిరైపోతుంటే దిక్కు తోచని స్థితిలో గుండె పగిలేలా రోదిస్తున్న రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని,పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని, అదే విధంగా ఉద్యాన పంటకు ఎకరాకు 20, వేల రూపాయలు, మామిడికి ఎకరాకు 30 వేల రూపాయలు వరి కి ఏకరాకు 10, వేల రూపాయలు మొక్కజొన్నకు 15 వేల రూపాయలు జంతువులు మరణిస్తే ఒక జంతువుకి 30 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు, రైతులు, గ్రామస్తులు




పాల్గొన్నారు.

# నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. ఎంపీపీ కలిగేటి కవిత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపిపితో కలుపుకోని ఐదుగురు ఎంపీటీసీలు, కోఆప్షన్ రజబ్ అలీ హాజరైయ్యారు. ఈసమావేశంలో అధికారులు గ్రామాల్లో జరిగిన పలు అంశాలపై అభివృద్ధిపై పాఠాలు చదివి వినిపించారు. ప్రజా ప్రతినిధులు ఒకటి రెండు మినహా ఏసమస్యలపై కూడా స్పందించలేదు. ఈసమావేశానికి వైద్య, నీటిశాఖ, హార్టికల్చర్ అధికారులు గైర్హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డా.మల్లురవి ని నాగర్ కర్నూల్ ఎంపీ గా గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇస్తాం

♦ తెలంగాణ మాదిగ దండోరా అధ్యక్షులు సతీష్ మాదిగ.
♦ టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్.



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
కాంగ్రెస్ వాది, తెలంగాణ రాజకీయాలను మలుపు తిప్పిన కాంగ్రెస్ పార్టీ చాణిక్యుడు, అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేసే నిజమైన అంబేద్కర్ వాది, పేద ప్రజల గొంతుకై గత 40 సంవత్సరాలుగా ఒకే పార్టీలో ఉంటూ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కుల మత బేధం లేకుండా పార్టీలకు అతీతంగా ఎవ్వరికి కష్టం వచ్చిన పిలిస్తే పలికే మల్లురవి అని పేరు తెచ్చుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు డా. మల్లురవి ని నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతి గా ఇస్తాం అని తెలంగాణ మాదిగ దండోరా అధ్యక్షులు సతీష్ మాదిగ , జడ్చర్ల నియోజకవర్గనికి చెందిన టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్ అన్నారు. అదే విదంగా నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లురవి ని ఎన్నిక చేసినందుకు తెలంగాణ తల్లి సోనియా గాంధి కి , ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి ,రాహుల్ గాంధీ కి ,తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ఏఐసీసీ నాయకులకు , టీపీసీసీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# ఏది మంచి? ఏది చెడు?

పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.



**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం- నోటి దుర్వాసన

మలబద్ధకం

వాంతులు

తలనొప్పిజి

పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉ పయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ

గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ

తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది

శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం

గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ

క్యాలరీలు కొవ్వుగా మారతాయి

అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉ ండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

## నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

## ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెస్ట్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

## ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

## చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం

చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.



ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్ధాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చుడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!

మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు




ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది.

విటమిన్- బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

## ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్థకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్జూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉ ంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.


అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉ ంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.

# Mining Fraud (Episode - 2)




# No security for Lives of People



# Granite Business in Crores



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

occurring in frequent? Because of such acts of destruction is the main reason for facing the angry of nature. These activities are making us to accumulate the sins of destruction.

Elagnadula...it is the sign of early history of Telugu people. This was the origin place of Satavahana kings. It is the right time for us to protect our history of pride. Simply saying words is not enough. We must turn into action plan to protect historical sites. Greedy people always confined to their selfish thinking. Unfortunately Government had forgotten its primary responsibility of taking care of such sites.

Now these private people are destructing the hills in the name creating wealth. Without creating the wealth how society will survive is the question posed by them. Elagandula and its surrounding villages surrounded by number of hills. They are rich in granite stones. This is natural resource. We must live by depending on them but not at the cost of their destruction. Unfortunately now what happening is this act of making ruin? This act is continuing since decades back. Granite business people continue to bring stones from surrounding villages and purify them at Elagandula water tank. For this purpose they require lot of water. During this process the waste produced as by-product is being left in this tank. Previous Government didn't give permission for such activities. But the present corrupt officials and leaders gave permission accepting the briberies from such business men. Now the smoke releasing from the granite cutters is covering entire village. Entire village environment is being spoiled with thick dust and causing health problems to the people. Pulmonary and cancer cases are gradually increasing. An ordinary smoke will cause damage to our lungs. Whereas this dangerous dust released from granite cutters turned slow death traps for the village people. Elagandula tank is remains historical sign of this region. Once this tank not only provided drinking water to Elagandula but also for Karimnagar. Before construction of L&D, it remains the source of drinking water for surrounding villages. Such great historical tank has now been facing danger of extinct due to granite activities. The lives of hundreds of families are fully dependent on this tank for their lively hood. Due to felling of stones after cutting activity finished, the tank gradually losing its existence and its area is shrinking. Now entire tank water is being covered with granite dust and its area also reduced to half of its original size. If this activity continued like this, within short period the Elagandula tank will disappear. Already now its water became polluted with granite waste material.

Especially Mudiraj people have been depended on fisheries activity in this tank for decades together for their livelihood. Now they have caught in the danger of losing their fishing activity, which remain the main source of their income. For the sake of one Granite business person the livelihood of entire Mudiraj people fell in stake. Unfortunately Government is not taking any interest to preserve the fort which remains as historical sign of this area. If government take steps to beautify this fort, it will attract tourists. At the same time granite activity will get stopped. The government shall take steps to stop this exploitation of fort in the name of digging out granite stones by the unscrupulous business men. Small number of business men causing to fell the lives of large number people in danger. Concerned officials shall take steps to protect the environment of this region. Then only nature will get protected and health of the people regains its normal status. So people in surrounding villages especially Mudiraj people shall come forward to stop this illegal granite activity. This is essential to protect their livelihood. Your lives are depended on this tank. It is your primary responsibility to protect this tank which remains the main source of your lives since decades. So make these business men to leave this place. Then only your lives remain in peace.

Scan QR to hear and read this news in our Natidhatri




# గేట్లెత్తింది కాంగ్రెస్ కాదు..



# కేసీఆర్!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ఎంత మంచినీటిలోనైనా చుక్కమురికి నీరు చేరితే మొత్తం చెడిపోతుంది. ఎంత మంచి తేనేలోనైనా ఒక్క చుక్కనీటి చుక్కకలిపితే పాడైపోతుంది. సరిగ్గా బిఆర్‌ఎస్‌లో ఇదే జరిగింది. నీటిలో మురికినీరు చేసినా శుద్ది చేసే అవకాశం వుంటుంది. కాని తేనెను బాగు చేయలేం. తిరిగి తేనెను ఉపయోగించలేం. ఇప్పుడు సరిగ్గా బిఆర్‌ఎస్ అదే స్దితిలో వుంది. అందుకే పాచి నీరును వేరు చేయాలి. ప్రతి ఇంట్లో వాటర్ ప్యూరిఫయర్ ఏర్పాటు చేసుకున్నట్లే బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ కూడా పార్టీని శుభ్రం చేస్తున్నారు. మలినమైన, మకిలమైన నాయకులను దూరం పెడుతున్నారు. నిజానికి గేట్లు ఎత్తేశామని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటుంది కాని, అసలు గేట్లు ఎత్తింది కేసిఆర్. పట్టి పట్టి లింగం కడితే భక్తుడు కాలేదు. నమ్మకం లేని వారిని ఎంత పట్టి వుంచినా బుద్ది మార్చుకోలేరు. వారికి కనీసం పశ్చాత్తాపం వుండదు. అందుకే కేసిఆర్ గత ఎన్నికల్లో చేసిన త్యాగం విలువ ఎవరూ గుర్తించలేకపోయారు. కేసిఆర్ నాయకులను ఎంతనమ్మారో వారికి ఇప్పుడు అర్ధం కాదు. ఓవైపు కాంగ్రెస్, మరో వైపు బిజేపి చేస్తున్న ప్రచారం ప్రజలతోపాటు బిఆర్‌ఎస్ నేతలు నమ్మారు. పార్టీని అలాంటి వాళ్లే నిండా ముంచారు. కేసిఆర్ ప్రజల్లోకి రాడు. ప్రజలను కలవడు. నాయకుల అప్పాయింటు మెంటు ఇవ్వడు. వారితో మాట్లాడడు. కనీసం వారికి విలువ ఇవ్వడు..అని ఎంత మంది ఎన్ని రకాలుగా ప్రచారం చేసినా కేసిఆర్ ఎప్పుడూ స్పందించలేదు. కారణం ఆయన తన పనితోనే పదేళ్లు సమాధానం చెప్పాడు. ఏ నాయకుడికి ఏం కావాలో, ఏ నియోకవర్గానికి ఏం చేయాలో అంతా చేశాడు.

చాలా మందికి గుర్తులేని అంశమేమిటంటే నాయకులు ఎవరూ హైదరాబాద్‌లో వుండకూడదు. నియోజకవర్గంలోనే వుండాలి. ప్రజలకు అందుబాటులో వుండాలి. అభివృద్దిలో భాగస్వామ్యం కావాలి. అదీ ప్రజాస్వామ్య సూర్తి. అంతే కాని నిత్యం నాయకులు సిఎంను కలుస్తూ, వారితో సంభాషణలు చేస్తూ, ప్రజలిచ్చిన విలువైన సమయాన్ని వృధా చేస్తూ కాలయాపన చేయడం చేయడం కేసిఆర్‌కు ఇష్టం వుండదు. అంతే తప్ప నాయకులను కలవకుండా రాజకీయాలు సాగుతాయా? ఈ మాత్రం చిన్న విషయాన్ని నాయకులు మిస్సయ్యారు. అందుకే చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజలకు దూరమయ్యారు. ఎమ్మెల్యేలు , నాయకులతో నిత్యం కూర్చుని, ప్రగతిని పక్కనపెట్టి, సంక్షేమాన్ని దూరం పెట్టి కాలం గడిపేందుకేనా తెలంగాణ తెచ్చుకున్నది. నాయకులతో, జనసంచారంతో వివాదాలకు కేంద్రంగా మారితే అది గాంధీభవన్ అవుతుందేగాని, ప్రగతి భవన్ ఎలా అవుతుంది? ఇదే బిఆర్‌ఎస్ నాయకులు చాలా మంది గుర్తించలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చూస్తున్నారు. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ప్రతి సారి పాలకులు డిల్లీ వెళ్లాలి. అక్కడనుంచి అనుమతి రావాలి. వారు చెప్పిందే చేయాలి. వారి అనుమతితోనే ప్రభుత్వం నడవాలి. ఇలాంటివి కోరుకునేవారు ప్రజలకు మేలు చేయలేరు. రాజకీయాలకు న్యాయం చేయలేరు. పత్రికలకు రాసుకోవడానికి వార్తలు మాత్రమే వుంటాయి. ఏ నాయకుడు ఏం మాట్లాడుతున్నాడు. ఏ నాయకుడు ఏం సమావేశమేర్పాటు చేస్తున్నాడు..ఈ వార్తలే కనిపిస్తాయి. కాని పదేళ్ల కేసిఆర్ పాలన ఏనాడు అలాంటి వార్తలు వినిపించలేదు. ప్రతి రోజు నీళ్ల గురించి చర్చ జరిగింది. ప్రతి రోజూ రైతు సంక్షేమం ఆలోచన సాగింది. ప్రతి క్షణం పేద వర్గాల అభ్యున్నతి కోసం ప్రయత్నం జరిగింది. అందులో భాగంగానే మిషన్ కాకతీయ వచ్చింది.

తెలంగాణలోని 46 వేల చెరువులకు మళ్లీ కలొచ్చింది. వాటిలోకి నీళ్లొచ్చాయి. తెలంగాణ వ్యాప్తంగా కాలువలొచ్చాయి. అసలు చెరువులు ఎలా నిండాయో కూడా తెలియని కాంగ్రెస్ వాళ్లకు సమాధానం చెప్పలేని నాయకులు, బిఆర్‌ఎస్‌లో కొనసాగుతున్నారంటే ఆశ్చర్యంగా వుంది. చెరువులు ఎలా నిండాయో కళ్లారా చూసిన నాయకులే వాటి గురించి చెప్పుకోలేకపోతే, ప్రజలకేం పనిచేస్తారు. పార్టీకేం ఉపయగపడతారు. అలాంటి వారికి పదవులు తప్ప, ప్రజాక్షేమం పట్టదు. మిషన్ భగీరథ అంటే ఏమిటి? ప్రతి ఇంటికి నీళ్లెక్కడి నుంచి వస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ఒట్టిపోయిన బావులు ఎలా నిండాయి. ఎండిపోయిన బోర్లు ఎలా పొలాలకు నీళ్లందించాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో...ఇళ్లలో ఎప్పుడూ వుండని కరంటు కేసిఆర్ పాలనతో రెప్పపాటు పోకుండా వుందో ఎవరికీ పట్టలేదు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టు వచ్చింది. తెలంగాణ సాగు విస్తీర్ణం పెంచింది. పుట్లకొద్ది ధాన్యపు రాశులు ఎలా వచ్చాయి. ఎప్పుడో చెరువులు నిండితే కనిపించే చేపలు తెలంగాణ నుంచి ఎగుమతి ఎలా అవుతున్నాయన్నది ఏ నాయకుడైనా అధ్యయనం చేశాడా? చేస్తే బిఆర్‌ఎస్‌ను వదిలి వెళ్లేవారు కాదు. ప్రగతిని కాంక్షించలేని నాయకులను కూడా కడుపులో పెట్టుకున్న కేసిఆర్‌ను కూడా వదిలేసుకునేందుకు సిద్దపడ్డవారినికాపాడుకోవాల్సిన అవసరం లేదు. అందుకే కేసిఆరే గెట్లెత్తారు. దాంతో గోడమీద పిల్లులు దూకేస్తున్నాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే కేసిఆర్ నాయకులను జల్లెడ పడుతున్నాడు. ఎవరు మన నాయకుడు, ఎవరు కాదన్నది తేల్చేస్తున్నాడు. బియ్యంలో మెరిగలు ఏరేసినట్లు ఏరేస్తున్నాడు. కాని వాళ్లు మాత్రం మేమే వెళ్లిపోతున్నామనుకుంటున్నారు. అలా వెళ్లిపోతున్నవారిలో ఇంత కాలం పదవులు అనుభవించినవాళ్లు, ఎంతో కొంత పార్టీ గుర్తించిన వాళ్లే వున్నారు. నిజానికి పార్టీ కోసం ఎంతో చేసినా, కేసిఆర్‌ను నమ్ముకొని వున్నవారు కండువా మార్చుకోవాలన్న ఆలోచన కూడా చేయడంలేదు. ఏ ముహూర్తానా గులాబీ కండువా భుజాన వేసుకున్నారో..ఆఖరు దాకా దాన్నే మోస్తామనుకునేవారు కూడా బిఆర్‌ఎస్‌లో చాలా మంది వున్నారు. వారు చాలు. కొత్త రక్తం ఎక్కిస్తే చాలు. పాత నీరంతా పోతుంది. పాచి నంతా తొలగించే పని మొదలైంది. మన వాళ్లెవరో, కాని వాళ్లెవరో తేల్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. ఎందుకంటే కాంగ్రెస్ విషయంలో ఒక మాట చెప్పుకోవాలి. గత పదేళ్ల కాలంలో కూడా అవకాశవాదులే కారెక్కారు. కాని పదేళ్లుగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అసలు సిసలు కాంగ్రెస్ వాదులు ఆ పార్టీలోనే వున్నారు. ఇప్పుడు కూడా బిఆర్‌ఎస్‌లోఎంత మంది కరుడుగట్టిన గులాబీ దళం వుందో తేల్చుకోవాల్సిన తరుణం ఏర్పడింది. ప్రతిపక్షంలో వున్నప్పుడు కొట్లాడేవారు కావాలే గాని, పదవుల కోసం ఆశపడేవారు ఎంత కాలమున్నా, ద్రోహులే అవుతారు. కోవర్టుల అవతారమే ఎత్తుతారు. సమయం చూసి కండువా మార్చేస్తారు. పార్టీ ప్రణాళికలు అమ్ముకుంటారు. పార్టీవేసేఎత్తులను అవతలివారికి లీక్ చేస్తుంటారు. అందుకే వెళ్లిపోయేవారిని ఎక్కడా ఆపాలని చూడడం లేదు. కాకపోతే ఇంత కాలం నమ్మకస్తులుగా వున్నవారిలో ఒకరిద్దరిని ఆపే ప్రయత్నం చేసినా, నీతి మాలిన వాళ్లు వెళ్లిపోయారు. అందుకే కేసిఆర్ ఇకపై ఎవరినీ ఆపేందుకు సిద్దంగా లేరు. వుండేవాళ్లే మన వాళ్లు. వెళ్లేవాళ్లు పరాయి వాళ్లు..అని గట్టిగా నిర్ణయం తీసుకున్నారు. అంతే..అదేంతే...

దీనిని అర్ధం చేసుకోలేని వాళ్లు ఏదో ఒకటి మాట్లాడుతుంటారు. బిఆర్‌ఎస్ ఖాళీ అవుతుందనే వార్తలు నమ్మేవారు కూడా నాయకులు కావడం వారి దౌర్భాగ్యం. పార్టీపై ఈగ కూడా వాలకుండా చూసుకోవాల్సిన వాళ్లు, తామే ఈగలై వెళ్లిపోతామంటే ఆపాల్సిన అవసరం కేసిఆర్ కులేదు. పైగా వెళ్లిపోయేవారంతా భయపడి వెళ్లిపోతున్నారు. అంటే తాము తప్పు చేశామని ఒప్పుకుంటున్నారు. తప్పుడు నేతలు బిఆర్‌ఎస్‌లో వుండాల్సిన అవసరం లేదు. గుమ్మడి కాయల దొంగలు అంటే భుజాలు తడుముకునేవారు బిఆర్‌ఎస్‌లో వుండి కూడా ఉద్దరించేదేమీ లేదు. రాజకీయ పార్టీ అన్న తర్వాత కొట్లాడే వాడే పార్టీకి సైనికుడౌతాడు. భయపడేవాడు పారిపోతాడు లేకుంటే, శత్రు పక్షం చేరి, చీడపురుగౌతాడు. పార్టీని పట్టిన చెదపురుగౌతాడు. అందుకు చెక్కకు పెట్టిన చెదకు మందే సరైన వైద్యం. పార్టీ నుంచి వెళ్లిపోయే అవకాశవాదులకు గేట్లు తెరవడమే అసలైన రాజకీయం. కేసిఆర్‌ను మించిన రాజకీయం ఎవరూ చేయలేరు. ఇంకా వందేళ్లయినా కేసిఆర్ రణతంత్రం పసిగట్టలేరు. బిఆర్‌ఎస్ ఓటమికి కారణం...నాయకత్వ లోపం కాదు...పార్టీని భ్రష్టుపట్టించిన స్వార్ధపరుల పాపం. అందుకే పాపాత్ములు పోవాల్సిందే. పాచినీరు మురికి కాలువలోకి వదలాల్సిందే...కొత్తనీరు తెచ్చుకోవాల్సిందే... యువతరం నీడలో బిఆర్‌ఎస్ గులాబీ మళ్లీ రెపరెపలాడాల్సిందే. పల్లెలన్నీ గులాబీ మయం కావాల్సిందే...కేసిఆర్ నాయకత్వంలో స్వర్ణయుగం చూడాల్సిందే..

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999